# 10

# “కలిసి ప్రార్థించే కుటుంబము”

## (ఎఫెసీయులకు 5:22-6:4)

ఇంటర్నెట్‌లో ఇది వరకు ఒక కథ ప్రాచుర్యంలో ఉండేది. అందుకే ఒక వ్యక్తి తన పని నుండి అలసిపోయి చిరాకుతో ఇంటికి చేరాడు. అప్పటి వరకు అతని కోసం ఎదురుచూసిన అతడి కొడుకు గుమ్మం దగ్గర నిలుచుండి “నాన్న, నిన్నో ప్రశ్న అడగనా?” అని అడిగాడు.

“ఖచ్చితంగా, ఏంటది?” అని అన్నాడతడు.

“నువ్వు గంటకు ఎంత సంపాదిస్తావు?” అని అడిగాడా పిల్లాడు.

“అవన్నీ నీకెందుకు?” నీకనవసర విషయమది.

“ప్లీజ్ నాన్న, నాకు చెప్పు. నువ్వు గంటకు ఎంత సంపాదిస్తావు?” ప్రాధేయపడ్డాడా పిల్లాడు.

“నాకు గంటకు నువ్వు ఎంత సంపాదిస్తావో చెప్తే, ఆ మొత్తాన్ని కూడబెట్టి నీ గంట సమయాన్ని నేను కొనుకుంటాను.” అని అన్నాడు పిల్లాడు.

ప్రతి కుటుంబం సమయాన్ని కలిసి గడపాలి. దైవిక మార్గంలో నడిపించే, బోధించే తల్లిదండ్రులు మరియు శ్రద్ధగా విని దాన్ని అనుసరించే పిల్లలు ఉన్న కుటుంబం ఆశీర్వదించబడుతుంది. ఇటువంటి కుటుంబమే, బైబిల్లో నున్న శ్రేష్టమైన కుటుంబాల్లో ఒకటిగా నున్న రేకాబు కుమారుడైన యెహోనాదాబు కుటుంబము. ఈ కుటుంబంలో దైవికంగా ఉండే పితరుడున్నాడు. మరియు మాట విని అనుసరించే పిల్లలున్నారు (యిర్మీయా 35:1-11). దేవుడు ఇశ్రాయేలును గద్దించుటకు ఈ కుటుంబాన్ని ఒక మాదిరిగా వాడుకున్నాడు (యిర్మీయా 35:12-17). ఇందులోని సారాంశం స్పష్టంగా ఉంది: ఇశ్రాయేలు తన పరలోకపు తండ్రి మాటను వినలేదు. ఇశ్రాయేలును దేవుడు విమర్శించడం స్పష్టంగా ఉంది. “మీరు చెవి యొగ్గక నా మాట వినకపోతిరి” (యిర్మీయా 35:15బి).

ఏదేమైనా దేవుడు యెహోనాదాబు కుటుంబాన్ని దీవించడాన్ని చూస్తున్నాము:

> మీరు మీ తండ్రియైన యెహోనాదాబు ఆజ్ఞకు విధేయులై అతని విధులన్నిటిని గైకొని అతడు మీకాజ్ఞాపించిన సమస్తమును అనుసరించుచున్నారు. కాబట్టి ఇశ్రాయేలు దేవుడును సైన్యములకధిపతియునగు యెహోవా సెలవిచ్చునదేమనగా – నా సన్నిధిలో నిలుచుటకు రేకాబు కుమారుడైన యెహోనాదాబునకు సంతతివాడు ఎన్నడునుండక మానడు (యిర్మీయా 35:18బి, 19).

ఈ కుటుంబం ఎంతగా దీవించబడింది!

మీరిప్పుడు క్రైస్తవులు. రేకాబీయుల కుటుంబంపై ఇయ్యబడిన ఆశీర్వాదం మీ కుటుంబం మీదను కుమ్మరించబడే అవకాశం మీకుంది. మీ కుటుంబం యొక్క తీర్మానాల మీద మీ ప్రభావాన్ని చూపించండి. తద్వారా అందరూ దేవునికి విధేయులై క్రైస్తవ్యం గౌరవించబడుతుంది.

దేవుని పరిశుద్ధతను అనుసరించే కుటుంబాన్ని వృద్ధి చేయడం ఎఫెసీయులకు 5:22-6:4లో చర్చించబడింది. క్రైస్తవునిగా, మీరు వీటిని జాగ్రత్తగా చదివి దేవుని ఆజ్ఞలను అనుసరించాలి. మీరు చీకటి నుండి వెలుగులోకి నడిపించబడ్డారు. మీ రక్షణను జాగ్రత్తగా పరిశీలించి, అర్థం చేసుకొని మీ కుటుంబం దేవున్ని ఘనపరిచేందుకు అది ఎలా ఉపకరిస్తుందో చూడండి.

ఒక పరిశుద్ధ కుటుంబంలో మూడు విషయాలుంటాయి. మొదటిగా, ఘనత, సమర్పణ, ప్రేమను చూపించే వివాహం. రెండవదిగా, మర్యాద, విధేయతలను చూపించే పిల్లలు. మూడవదిగా, బోధించి, మార్గోపదేశం చేసి పెంచే తల్లిదండ్రులు. ఎఫెసీ పత్రికలోని ఈ వాక్యాన్ని చూసి క్రైస్తవుడవడం అనేది మీ కుటుంబంలో ఎలాంటి మార్పును తీసుకొస్తుందో చూడండి.

## క్రైస్తవ కుటుంబము వివాహబంధాన్ని గౌరవిస్తుంది (5:22-33)

వివాహం అనేది సమాజానికి పునాదిగా గుర్తించబడిన ఒక వ్యవస్థ. ఒక సమాజంలో మంచి వివాహ వ్యవస్థ ఉంటే ఆ సమాజం మంచిగా ఉంటుంది. ఒకవేళ వివాహ వ్యవస్థ బలహీనంగా ఉంటే, దానికక్కడ గౌరవం లేకుంటే అప్పుడా సమాజం బలహీనంగా ఉంటుంది. చీటిలోనున్న అనేకమంది మంచి వివాహం కోసం ప్రయత్నిస్తుంటారు. దేవుడు పురుషుడ్ని స్త్రీని నిర్మించినప్పుడు వారిలో ఒకరిపట్ల మరొకరికి ఆసక్తిని, అనుబంధాన్ని ఉంచాడు. అందులో ఎంతో ప్రేమ బంధింపబడియుంది. అది కేవలం వివాహంలో మాత్రమే తృప్తిపరచబడుతుంది. ఇటువంటి వివాహం ఒక కల మాత్రమే. అది ఎన్నటికి జరగదని అనేకమంది అనుకుంటారు. వాక్యం చెప్పబడిన ఇటువంటి వివాహం అసాధ్యం అని నిరాశావాదులు అంటుంటారు.

జీవితపు అసాధ్యాలను దేవుని సువార్త సుసాధ్యం చేస్తుంది. వీరు మారడం అసాధ్యం అనుకున్న ఎంతోమంది మార్పు చెందారు. (సౌలు మారుమనస్సును చూడండి, అపొస్తలుల కార్యములు 9:13, 14 మరియు 1 తిమోతి 1:13.) జీవన విధానంలోని అసాధ్యంగా అన్పించిన విషయాలు కూడా సువార్త చేత మారిపోయాయి (1 కొరింథీయులకు 6:9-11). మనిషిలోని ద్వేషం, అసూయ, అసంతృప్తి అనేవి ప్రేమ, సమాధానంగా మారడం అసాధ్యం అనుకుంటాము. కానీ అటువంటి వైఖరి ఉన్న వ్యక్తులు కూడా సువార్త శక్తిచేత మారిపోయారు (కొలొస్సయులకు 1:21, 22). సువార్త ఎన్నో ఆశ్చర్యకరమైన మార్పులు తెచ్చుటకు చేయగల సమర్థమైనది. సువార్త మీ వివాహాన్ని మార్చి దేవునికి పరిశుద్ధంగా సమర్పించగల శక్తి గలది.

### లోబడియుండే భార్య

దైవిక వివాహంలో లోబడియుండే భార్యయుండాలి (5:22-24). వాక్యం స్త్రీ యొక్క ఘనత, విలువను స్పష్టంగా చెప్తుంది. స్త్రీలను అగౌరవంగా చూడాలని వాక్యంలో ఎక్కడా చెప్పబడలేదు. వివాహబంధం ద్వారా భార్య మరింత గౌరవాన్ని, హోదాను పొందుతుంది. చీకటి నుండి సువార్త వెలుగులోకి నడిపించబడిన స్త్రీ వివాహంలో లోబడియుండడం ద్వారా తన మారుమనస్సును చూపిస్తుంది.

స్త్రీ తమ స్వపురుషునికి లోబడియుండడమంటే, భర్త పౌరుషంగా మాట్లాడాలని, తనను

కఠినంగా చూడాలని, శారీరకంగా హింసించాలని, అర్థం కాదు. నాకు ఒక జంట తెలుసు. వారు మారుమనస్సు పొందగానే, భర్త ఇలా అన్నాడు – "ఇక నా భార్య క్రైస్తవురాలుగా వాక్యం చెప్పినట్లు నాకు లోబడియుండాలి." విధేయత విషయంలో వాక్యం ఇలా చెప్పడం లేదు.

భార్య తన భర్తకు వాక్యపరంగా లోబడడం అనేది మూడు ప్రధాన విషయాలపై ఆధారపడియుంటుంది. *మొదటిగా, ఇది దేవుని చిత్తము* (చూడండి 5:22). ఈ విధేయత "ప్రభువునకు లోబడినట్లుగా" అన్న మరోమాటతో చేర్చబడింది. భార్య ప్రభువునకు లోబడియున్న విధంగానే భార్య తన భర్తకు లోబడియుండాలి. దేవునికి మనం లోబడియుండడం అనేది ఆయన మనలను ఎంతగా ప్రేమిస్తున్నారన్న విషయాన్ని మనం అర్థం చేసుకోవడం మీద ఆధారపడియుంటుంది. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని మనం ఎరిగియుంటే మనమాయనకు లోబడియుంటాము. భర్త యెడల చూపించే ప్రేమకు ప్రతిఫలంగా భార్య అతడిపట్ల ప్రేమతో ప్రతిస్పందిస్తుంది. తన భార్య తనకు లోడియుండాలని భర్త కోరుకుంటే, అతడు అందుకు సరైన కారణాన్ని ఇవ్వాలి. *రెండవదిగా, ఇది దేవుని నిర్మాణం* (5:23). సంతోషం ఉండాలంటే సరైన క్రమం ఉండాలి. దేవుడు కుటుంబంలో ఆ క్రమాన్ని ఉంచాడు. పురుషుడు "శిరస్సు"; అతడు కుటుంబాన్ని నడిపించాలి. అంటే స్త్రీకు తక్కువ స్థానం ఉందని దీనర్థం కాదు. అంటే వివాహంలో సరైన క్రమం ఉందని అర్థం. *మూడవదిగా, ఇది దేవుని మర్మము* (5:32). భార్య యొక్క విధేయత, ప్రభువునకు సంఘం చూపించే విధేయతవంటిది. భర్త తన వివాహాన్ని ప్రేమ, నమ్మకం, అర్థం చేసుకోవడం, తర్కము, సాత్వీకముతో నడిపించాలి. తద్వారా తన భార్య భర్త మార్గాన్ని అనుసరిస్తుంది.

భార్య యొక్క విధేయతలోని ముఖ్య లక్షణం ఈ ప్రశ్నలో స్పష్టమవుతుంది: "ఈ పని ప్రభువునకు సరిపోలుతుందా?" (చూడండి కొలొస్సయులకు 3:18).

**త్యాగమయుడైన భర్త**

దేవునికి సంతోషకరంగా నుండే వివాహంలో భర్త త్యాగపూరితంగా ఉండాలి (ఎఫెసీయులకు 5:25-33). వివాహ వ్యవస్థలో భర్త యొక్క పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది. భార్య యొక్క పాత్ర కంటెను భర్తయొక్క పాత్ర గురించే ఎక్కువ వచనాలు తెలియజేస్తున్నాయి. *మొదటిగా, దేవుడు చూపించిన ప్రేమతోనే భర్త తన భార్యను "ప్రేమించాలి"* (5:25). ఈ అగపే (ప్రేమ) నిస్వార్థ ప్రేమవలె భర్త తన భార్యకు చూపించాలి. ఈ ప్రేమ ద్వేషం, హృదయం గాయపడడం, సరైన ప్రవర్తన లేకపోవడం వంటి పరిస్థితులున్నా ఉంటుంది. క్రీస్తు తన సంఘంను ప్రేమంచిన రీతిగా భర్త తన భార్యను ప్రేమించాలి. *రెండవదిగా, భర్త తన స్వంత దేహమును ప్రేమించిన రీతిగా తన భార్యను ప్రేమించాలి* (5:28). తన భార్య యెడల భర్త సున్నితంగా, శ్రద్ధవహించువానిగా ఉండాలి. ఎవరైతే మానసికంగా సరైన స్థితిలో ఉండరో వారే తమ దేహమును గాయపరుచుకుంటారు. *మూడవదిగా, భర్త తన భార్యను సమర్పణగా ప్రేమతో ప్రేమించాలి* (5:31). భర్త తన భార్యను ఎన్నుకున్న తరువాత తన పూర్వపు కుటుంబాన్ని మరిచిపోవాలి. అతడామెను ప్రేమిస్తున్నాడు కాబట్టి ఆమెలోనున్న లోటుపాట్లను ఎత్తిచూపకూడదు. తన భార్య యందు అసంతృప్తిని వ్యక్తం చేయకూడదు. భర్త యొక్క త్యాగపూరిత ప్రేమలో ముఖ్య లక్షణాలు ఏమంటే తన భార్య యెడల ప్రేమ, గౌరవం,

ఘనతను, చూపించడం (5:33).

జంటగా "ఏకమవడం" అనేది క్రైస్తవ వివాహ లక్షణం (5:31). "ఏకమవడం" అను పదం యొక్క గ్రీకు పదం "కలిపి అతికించబడడం" అన్న అర్థాన్నిస్తుంది. అంటే భార్య భర్త లిరువురూ సాధ్యమైనంత దగ్గరగా కలిసియుంటారని! వీరిద్దరూ ఒకే కప్పు క్రింద కలిసి జీవించడం లేదా శృంగార జీవితాన్ని అనుభవించడం, పిల్లల్ని కనడం వంటి వాటి కంటే మరింత సఖ్యతను అనుభవిస్తారు. ప్రేమతో బంధింపబడిన భార్యభర్త లిరువురూ వివాహాన్ని మరింతగా రుచి చూస్తారు. వారు సమర్పణతో ఏకమై ఒకరి యెడల ఒకరు సంపూర్ణత కల్గియుంటారు. వారికి మరియు దేవునికి మధ్యనున్న ఆశ్చర్యరకమైన తృప్తిని కనుగొంటారు. ఈ సఖ్యత వారి మధ్యనుండే ఒప్పందం మరియు నమ్మకానికి అతీతంగా ఉంటుంది. ఇది సహజ ఆకర్షణకు అతీతమైనది. ఇందులోని బంధం కాగితం ముక్క మీదో, ఉంగరం మీదనో ఆధారపడిలేదు. దేవుడు ఈ బంధాన్ని ఎలా నిర్మించాడంటే, దీని ద్వారా స్త్రీ పురుషలిరువురూ ఏకం చేయబడి, వారిద్దరూ ఆయనతో సంబంధం కలిసియుంటారు. ఇది ఆత్మీయ ఐక్యత. ఈ ప్రేమాబంధంలో విలువ, సున్నితత్వం, వివరించలేని బంధం ఉన్నాయి.

క్రైస్తవ భార్యభర్తలు తమ వైవాహిక బంధాన్ని పవిత్ర పరిచి నిజమైన ఆనందాన్నిచ్చే కుటుంబ వాతారణాన్ని ఏర్పరచగలరు. ఒకరు తన యవ్వనకాలపు ప్రేమతో తన దినములన్నిటిని ఆనందించడం నిజంగా ఒక ధన్యత (సామెతలు 5:18) అటువంటి బంధాన్ని నిర్లక్ష్యం చేయడం హృదయవేదనకరం (సామెతలు 2:17).

### నమ్మకమైన పిల్లలున్న క్రైస్తవ కుటుంబం ఆశీర్వదించబడుతుంది (6:1-3)

క్రైస్తవుడవడం ద్వారా ఒకరి వైఖరి మారిపోతుంది. ఒక పిల్లవాడు సువార్తను విని, దాన్ని నమ్మి, పశ్చాత్తాపడి, ఒప్పుకొని, బాప్తిస్మం పొందేందుకు తగినవాడైతే, వాడు 6:1-3లో విరించబడిన మార్పు వైఖరని చూపించేంత సమర్థుడు.

తమ తల్లిదండ్రులకు విధేయత చూపించినవాడు ఆనందంగా ఉంటాడు. అతడు జీవితంలో ఎన్నో ఆశీర్వాదాలను పొందుకుని, వాటిని ఇతరులకూ అందజేస్తాడు (సామెతలు 10:1; 13:1; 15:5, 20). పిల్లలు విధేయులుగా ఉండాలి. అవిధేయులైన పిల్లల విషయంలో అశ్రద్ధ చూపించమని లేదా తమ సామర్థ్య విషయంలో రాజీపడమని వాక్యం బోధించడంలేదు.

"విధేయత" (1వ వచనం) అన్న పదం పిల్లలు తల్లిదండ్రుల మాటలకు లోబడియుండాలని, అంగీకారయోగ్యంగా ఉండాలని తెలియజేస్తుంది. ఒక పిల్లవాడు తన తల్లిదండ్రులకు లోబడకపోతే, అతనికి క్రమశిక్షణ ఎంతో అవసరం (సామెతలు 13:24; 19:18; 22:15; 23:13, 14).

పిల్లలు విధేయత కలిగియుండాలన్నదే సహజ లక్షణంగా తల్లిదండ్రులు చూడాలి. విధేయత విషయమైన ఐదు విషయాలను పరిగణించుదాం! (1) తల్లిదండ్రులకు పిల్లలు చూపించే విధేయత ప్రభువు నందున్నవారి ఆశయాలకు అనుగుణంగా ఉంటుంది. తల్లిదండ్రుల సూచన ప్రభువు చిత్తమునకు విరుద్ధముగా ఉంటే పిల్లలు దానికి లోబడకూడదు. (2) పిల్లలు లోబడి యుండాలి. ఎందుకంటే అది సమాజానికి దేవుని ఆదేశం. (3) పిల్లలు లోబడి యుండాలి ఎందుకంటే అది దేవుని సంతోషపెడుతుంది. అంతేకాకుండా పిల్లలు లోబడితే అది దేవుని

సంతోషపెడుతుంది అని వారికి నేర్పించాలి. (4) పిల్లలు తమ తల్లిదండ్రులను గౌరవిస్తారు కాబట్టి లోబడి యుంటారు. 2వ వచనములోని "సన్మానించడం" అన్న పదానికి "ఒకరి విలువను గణముగా ఎంచడం" అని అర్థం. పిల్లలు తమ తల్లిదండ్రులను ప్రేమించి వారిని అమూల్యమైన వారిగా ఎంచుతారు. (5) విధేయత దేవుని వాగ్దానముల ఆశీర్వాదమును కలుగజేస్తుంది.

## క్రైస్తవ కుటుంబం ఆత్మీయ బోధనల చేత నడిపించబడుతుంది (6:4)

క్రైస్తవులైన తల్లిదండ్రులుగా మీబోధను ఇది వరకు లోకంలోనున్నప్పటి బోధకంటే ఇప్పటి బోధన విభిన్నమైనదని మీరు గుర్తిస్తారు. దైవికులైన తల్లిదండ్రుల బోధ యవ్వనస్థుడైన తిమోతి తన తల్లి మరియు అవ్వ నుండి పొందినబోధవంటిది (2 తిమోతి 1:5; 3:14, 15).

క్రైస్తవ తల్లిదండ్రులు తమ పిల్లలకు "కోపమును" రేపరు. కోపము రేపడం అంటే పిల్లలు గంధరగోళం. ఆందోళన లేదా తత్తరపాటుతో నిండియుండడం అని కాదు. పిల్లలకు "కోపమును" పుట్టించడం అనేది సరికాదు. ఒక్కోసారి తల్లిదండ్రులు తమపిల్లలకు పరిధిలను నిర్థేశించడంలో స్థిరంగా ఉండరు. కాబట్టి వీరి కోపము కలుగవచ్చు అలాగునే తల్లిదండ్రులు నిర్థేశించిన పరిధులను పిల్లలు అతిక్రమించినప్పుడు క్రమశిక్షణ లేకుండినప్పుడు వివాదాలు కలుగుతాయి. పిల్లలు విధేయులవ్వాలని దేవుడు కోరుతున్నా, తల్లిదండ్రులు అస్థిరత్వం వారిన అందుకు భిన్నముగా నిరుత్సాహపరుస్తుంది (కొలొస్సయులకు 3:21).

క్రమం తప్పకుండా ఆరాధనకు ఒక కుటుంబం హాజరవుతుండేది. కాని తరువాత తండ్రి రావడం మానేశాడు. ఒక రాత్రి కుటుంబమంతా కలిసి భోజనం చేస్తుండగా అతని చిన్న కుమార్తె తండ్రిని చూసి "నాన్న దేవుడు చనిపోయాడా?" అని అడిగింది.

"లేదు దేవుడు చనిపోలేదు. నీకెందుకు అనుమానం వచ్చింది?" అని అడిగాడు.

"అయితే నాన్న నీవు ఇది వరకులా దేవుడుతో మాట్లాడడం లేదు. ఇది వరకులా ఆరాధనకు వెళ్ళడం లేదు కదా. ఒకవేళ ఆయన చనిపోయియుంటాడేమోననుకున్నా" అని అంది. ఆ అమాయకపు మాటలు తండ్రిని వేధించాయి. అతడు తిరిగి పశ్చాత్తాపపడి ప్రభువుతో తిరిగి సమాధానపడేంత వరకు అతడికి సమాధానం దొరకలేదు.

పిల్లలను "క్రమశిక్షణలో" (పోషించుట; KJV) పెంచడం క్రైస్తవ తల్లిదండ్రుల బాధ్యత. పౌలు ఇక్కడవాడిన గ్రీకు పదం శరీరమును ఆరోగ్యంగా ఉంచుటకు శ్రద్ధ తీసుకోవడమును సూచిస్తుంది. తరువాత ఇదే పదం దేహం, మనస్సు, ఆత్మలకు ఇచ్చే శ్రద్ధను సూచించుటకు వాడబడింది. తద్వారా అన్ని రకాల శ్రద్ధ చేయబడుతుంది. తల్లిదండ్రులు పిల్లల ఆత్మీయ వృద్ధి కంటే, వారి సామాజి మరియూ సరదాలకే శ్రద్ధ వహించడం ఎంత విచారకరం!

పిల్లలను పెంచడంలో తల్లిదండ్రుల ప్రాథమిక లక్ష్యాన్ని ఈ ఒక్క మాట స్పష్టం చేస్తుంది. "ప్రభువు యొక్క శిక్ష మరియు బోధ." అన్ని విషయాల కంటే పిల్లలు దేవుని బోధలో సరిగా నున్నారా. అన్న విషయంలోనే తల్లిదండ్రులు అధిక శ్రద్ధ వహించాలి. పిల్లల ప్రాధాన్యతల జాబితాలో దేవునికి విధేయులైయుండడం అన్న అంశాన్ని తల్లిదండ్రుల చివరన చేరుస్తారు. తమ పిల్లలు ఆటల్లోను, పాటల్లోనూ ముందుండాలనుకొనే తల్లిదండ్రులు దేవుని విషయంలో అశ్రద్ధ చేస్తారు. దేవుని ఆరాధించడం గాకుండా సరదా ఆటపాటలనే మొదటి ప్రాధాన్యంగా

ఎంచే తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎంత విలువైన శిక్షణను అందిస్తున్నారు?

నూతనంగా విశ్వాసిగా, విలువైన మీ చిన్నారులు మీకేది ప్రాధాన్యం అనిపించిందో దాని ప్రకారం గాకుండా ప్రభుని బోధ ప్రకారం పెంచడం అవశ్యకమని మీరు గుర్తించాలి. ప్రభుని బోధకు అనుగుణంగా మీ పిల్లలను పెంచేలా మీరు శ్రద్ధ వహించాలి. లోకానుసార విషయాలు గాకుండా ఆత్మీయ విషయాలే మీ ప్రధాన్యతగా ఉండాలి. లోకపర, బహుమానాలు, పతకాలు, కిరీటాలు, మరుగైపోవచ్చు పిల్లలను పెంచునప్పుడు తల్లిదండ్రుల ఈ ప్రశ్నను అడగాలి. "అరవై సంవత్సరాల తర్వాత ఎలా ఉంటుంది?" దీని సమాధానం మీ పిల్లలను ప్రభుని బోధలో పెంచాలన్న మీ బాధ్యతను గుర్తించుకునేలా చేస్తుంది.

## ముగింపు విషయాలు

ఎఫెసీయులకు 5:22-6:4లోని ఈ విషయాలను చర్చించిన తరువాత, యెహోనాదాబును గురించిన ఉదాహరణ ఇంకనూ కనబడుతుంది. ఒక దైవిక పితరుని బోధ తన పిల్లలు, వారి తరువారు దేవుని చిత్తాన్ని అనుసరించునట్లు సహాయం చేస్తుంది ఈ కుటుంబం దేవుని పరిచర్యకు కట్టుబడియుంది.

మారుమనస్సు ప్రక్రియ దేవుని ఆత్మీయ కుటుంబపు విలువను గ్రహించేందుకు మాత్రమే సహాయపడదుగానీ ఆయన యొక్క ఈ లోకపు కుటుంబాన్ని అర్థం చేసుకునేందుకు సహాయపడుతుంది. క్రైస్తవుడవడం ద్వారా కుటుంబపు ఆశీర్వాదం అవగతమవుతుంది. మనం దేవునికి మన జీవితాలను సమర్పించుకున్నప్పుడు మనం భర్తలుగా, భార్యలుగా, తల్లిదండ్రులుగా, పిల్లలముగా దేవునికి కుటుంబం ద్వార మహిమను తీసుకు వస్తాము. భార్య భర్తలు, పిల్లలు దేవుని వాక్యానుసారంగా నున్నప్పుడు ఆశీర్వాదాలు కలుగుతాయి, మీరు క్రీస్తును అనుసరించాలనుకున్న తీర్మానాన్ని బట్టి మీ కుటుంబం, సమృద్ధికర జీవితాన్ని అనుభవిస్తుంది.

క్రైస్తవ కుటుంబం యొక్క ఆశీర్వాదాలను గురించి ఒక కథ ఉంది. మరణావస్థలోనున్న కుమారుడును తండ్రి ఉన్నాడు. అతడు పని నుండి ఇంటికి రాగానే అతడి భార్య ఇలా చెప్పింది. "ఈ రాత్రి మన బాబు బ్రతకడం కష్టమేమో!" అంది. వెంటనే అతడు తన కుమారుని యొద్దకు వెళ్ళి మాట్లాడుతుండగా, తన ఈ రాత్రికి చనిపోతానని కుమారునికి అర్థం అయ్యింది. తండ్రి ఏడుస్తుండగా, కుమారుడు తండ్రిని ఓదారుస్తూ, "నాన్నా, నా కోసం ఏడ్వకండి, నేను యేసయ్య దగ్గరకు వెళ్ళి, నాకు ఊహవచ్చినప్పటి నుండి నువ్వు నా కోసం ప్రార్థిస్తూనే ఉన్నావని చెప్తాను." అని అన్నాడు. మంచి క్రైస్తవ తల్లిదండ్రులుగా మీరుండాలంటే, మీరు మీ పిల్లలను ప్రేమిస్తున్నారని, వారికోసం ప్రార్థన చేస్తున్నారని, వారి ఆత్మీయాభివృద్ధిని కాంక్షిస్తున్నారని వారికి గుర్తెరిగేలా చేయాలి!

చీకటిని విడిచి వెలుగును అనుసరించాలన్న మీ నిర్ణయం మీ కుటుంబాన్ని ఎలా మారుస్తుందో చూడండి. దేవుని వెలుగులో మీరు మీ కుటుంబాన్ని నడిపిస్తుండగా ఎన్నో ఆశీర్వాదాలు కలుగుతాయి.